# మహా జాతర

మన జాతర - మన మేడారం

నమస్తే తెలంగాణ

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 వరంగల్ III



మేడారం దారుల్లో ఇసుకేస్తే రాలనంత జనం



## క్లాత్ సంచులనే వాడుదాం..

గోవిందరావుపేట, ఫిబ్రవరి 22: మేడారంలో కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాల్‌ను జాతర నోడల్ ఆఫీసర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ గురువారం ప్రారంభించారు. క్లాత్ సంచులను ఆవిష్కరించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం జాతరలో భక్తులు పాలిథిన్ కవర్లు కాకుండా బట్టసంచులనే వాడాలని సూచించారు.

## నేనూ స్నానం చేశానోచ్!



వాజేడు : మేడారం వనదేవతలను దర్శించుకోవడానికి చాలా మంది కుటుంబ సమేతంగా వచ్చారు. ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కను కూడా తీసుకొచ్చి ఇలా జంపన్నవాగులో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానం చేయిస్తూ కనిపించగా 'నమస్తే' క్లిక్‌మనిపించింది.

జంపన్నవాగులో పెంపుడు కుక్కకు స్నానం చేయిస్తున్న భక్తుడు

## మే ఐ హెల్ప్ యూ !



మేడారంలో సహాయక కేంద్రంలో సూచనలు చేస్తున్న అధికారులు

## లక్ష్మీదేవర సందడి..



జాతరలో సంప్రదాయ నృత్యం చేస్తున్న లక్ష్మీదేవర

## కంకవనంలో కళాజాత..

ఏటూరునాగారం : కోట్లాది మంది భక్తులకు వేదికైన మేడారంలో కళాజాత ప్రదర్శనలతో అవగాహన కల్పిస్తున్నారు. వెట్టిచాకిరి విముక్తి, ఇతర సామాజిక రుగ్మతలపై కళాజాత బృందం నిర్వాహకుడు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 10 మంది కళాకారులు వివిధ రూపాల్లో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలను జాగృత పరుస్తున్నారు. అవసరమైన కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. రెండు రోజులుగా కళాజాత ప్రదర్శనలతో ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు కిరణ్‌కుమార్ తెలిపారు.







జాతకం చెప్పించుకుంటున్న వృద్ధురాలు

## అంతా మంచే జరుగుతదా?

ములుగు రూరల్, ఫిబ్రవరి 22 : సమ్మక్క, సారలమ్మ మీద భారం వేసి మేడారం వచ్చిన. నా రాత ఎలా ఉంది? నాకు అంతా మంచే జరుగుతదా? అంటూ ఓ వృద్ధురాలు జాతరలో కోయ దొరల వద్ద జాతకం చెప్పించుకుంటూ కనిపించింది.

## ఎస్సైలకు డీఎస్పీల సూచనలు..

### భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

మంగపేట : జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని డీఎస్పీలు వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్‌బాబు, సురేశ్ పోలీస్ అధికారులు, ఇతర సిబ్బందికి సూచించారు. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం వద్ద 56మంది ప్రొబేషనరీ ఎస్సైలు, ఇతర సిబ్బందికి వారు సూచనలు చేశారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల మీదకు రాకతో భక్తుల రద్దీ పెరుగుతుందని, దర్శనానికి వచ్చే, వెళ్లే వారికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. తిరిగి వెళ్తున్న భక్తులను క్యూలైన్ల వారీగా విభజించాలని చెప్పారు.

జంపన్న వాగులో భక్తుల స్నానాలు





భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్



మేడారంలో బస్ పాయింట్



మేడారం బస్‌పాయింట్ వద్ద భక్తులు



జాతర బందోబస్తులో పోలీసు అధికారులు